# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 217 | శనివారం 28-12-2024 | పేజీలు : 8 | వెల-6




## ఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు

ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు

మన్మోహన్ కు నివాళి

అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం

దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం

2లో



## మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం : పవన్

మన్మోహన్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్

మన్మోహన్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం

ఆయన నాయకత్వం దేశ గమనాన్ని మార్చేసిందన్న జనసేనాని

2లో




## సంగీత, అహ్మద్ ల వివాహానికి హాజరైన జగన్

పులివెందుల పర్యటనలో ఉన్న జగన్

విజయ గార్డెన్స్ లో జరిగిన వివాహానికి హాజరు

ఈరోజు బెంగళూరుకు తిరుగుపయనమవుతున్న జగన్

వైసీపీ అధినేత జగన్ పులివెందుల పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. పులివెందుల విజయ గార్డెన్స్ లో జరిగిన సంగీత, అహ్మద్ ల వివాహానికి జగన్ తన భార్య భారతితో కలిసి వివాహానికి హాజరయ్యారు.

జగన్ కు నూతన వధూవరులు పాదాభివందనం చేశారు. వారిని జగన్ దంపతులు ఆశీర్వదించారు. జగన్ తో పాటు పెద్ద సంఖ్యలో వైసీపీ నేతలు, కార్యకర్తలు కూడా వివాహానికి హాజరయ్యారు. మరోవైపు జగన్ ఈరోజు పులివెందుల పర్యటన ముగించుకుని బెంగళూరుకు తిరుగుపయనమవుతున్నారు.



## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన సీఎం చంద్రబాబు, పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఢిల్లీ ప్రతినిధి :-డిసెంబర్ 28 (పల్లె వెలుగు )

ఢిల్లీలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తోటి టీడీపీ ఎంపీలు, కేంద్ర మంత్రులతో కలిసి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి పూలమాలతో నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మ ృతి చెందిన మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

### ఎంపీడీవోపై దాడి....

## కడప వెళ్లనున్న పవన్ కల్యాణ్

గాలివీడు ఎంపీడీవోపై వైసీపీ నేత దాడి

తీవ్రంగా గాయపడి రిమ్స్ లో చికిత్స పొందుతున్న జవహర్ బాబు


ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్న పవన్ కల్యాణ్

దాడికి పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

2లో




అసలు ఎవరి అండతో ఆనంద్ కమలదళంలో చేరారని నేతలంతా ఆరా తీస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం చక్కబెట్టిన ఆడారి ఆనంద్.. పొలిటికల్ స్కెచ్ చూసి ఇప్పుడు ప్రతీ ఒక్కరు ఆశ్చర్యపోతున్నారు.



## కూటమిలో ఆడారి సెగ!



2లో



## పోటీ డౌటే!

### కరీంనగర్ పట్టభద్రుల స్థానం నుంచి పోటీపై బీఆర్ఎస్ మల్లగుల్లాలు!

### స్వతంత్రులకే మద్దతిచ్చే చాన్స్

కోట్లు కుమ్మరించినా 'నల్లగొండ'లో గెలువలే

ఇండిపెండెంట్లకు మద్దతివ్వడమే బెస్ట్..?

కారు పార్టీ లీడర్ల అంతర్మథనం

హైదరాబాద్ బ్యూరో పల్లె వెలుగు

త్వరలో జరగబోయే కరీంనగర్-నిజామాబ ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల నియోజక నుంచి బీఆర్ఎస్ పోటీ చేసే అవకాశం లే తెలుస్తోంది. వరుస పరాభవాలతో పరేషా ఉన్న గులాబీ పార్టీ ఈ సారికి ఎవరైనా ఇండి డెంట్ కు మద్దతు ఇవ్వాలనే

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం.. పవన్

భారత మాజీ ప్రధాని, దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. మన్మోహన్ సింగ్ ఇక లేరని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని జనసేనాని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణి? ప్రార్థిస్తున్నానని పవన్ ట్వీట్ చేశారు.

"గొప్ప రాజనీతిజ్ఞుడు, దూరదృష్టి గల ఆర్థికవేత్త, మేధావి మాజీ ప్రధానమంత్రి, పద్మవిభూషణ్ డా. మన్మోహన్ సింగ్ మృతిపట్ల యావత్ భారత్ సంతాపం తెలియజేస్తోంది. ఆయన నాయకత్వం దేశ గమనాన్ని మార్చేసింది. ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రిగా, ఆధునిక మరియు ప్రగతిశీల భారత్‌కు పునాది వేసిన మైలురాయి లాంటి ఎల్‌పీజీ ( లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) సంస్కరణలను ఆయన ప్రవేశపెట్టారు.

పీవీ, మన్మోహన్ ద్వయం దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడింది. స్థిరత్వాన్ని పునరుద్ధరించారు. వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయి. యూపీఏ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ), సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ), విద్యా హక్కు వంటి మైలురాయి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. ఇది మిలియన్ల మంది జీవితాలను తాకింది.

ఆయన మేధస్సు, చిత్తశుద్ధి, ప్రజా సేవ పట్ల అంకితభావం దేశాభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేసిన నాయకుడిగా ఆయనను నిలబెట్టాయి. మన్మోహన్ సింగ్ పనితనం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఆయన నిశ్శబ్దం పెద్ద గొంతు కంటే పెద్దదిగా మాట్లాడింది. ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణి? కోరుకుంటున్నాను" అని పవన్ ట్వీట్ చేశారు.

## ఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. అనంతరం, మన్మోహన్ కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు.

అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. దేశానికి మన్మోహన్ అవిశ్రాంతంగా సేవలందించారని, ఆయన మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.

మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని, ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వర్తించారని కీర్తించారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకువచ్చారని వెల్లడించారు.

## కూటమిలో ఆడారి సెగ!

జంపింగ్ జపాంగ్ పరిణామాలతో.. విశాఖ జిల్లా రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయ్. రోజుకో నేత బైబై చెప్తుండడంతో.. వైసీపీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయ్. వైసీపీకి హ్యాండ్ ఇస్తున్న నేతలు.. కూటమి పార్టీల వైపు చూస్తుండగా.. పాలిటిక్స్‌ను మరింత ఆసక్తికరంగా మార్చుతున్నాయ్. పీకల్లోతు రాజకీయ కష్టాల్లో మునిగిపోయిన ఓ నేత ఇప్పుడు కూటమి పార్టీలో చేరడం.. కొత్త పంచాయితీకి కారణం అవుతోంది. ఇంతకీ ఎవరా నేత.. ఏం జరుగుతోంది.. ఆయన ఎందులో చేరితే ఏంటి.. కూటమిలోని మిగతా పార్టీలకు ఎందుకు సమస్య..

విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఉన్న ఆడారి ఆనంద్ కుమార్.. గత ఎన్నికల్లో వైజాగ్ వెస్ట్ నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఐతే ఆయన ప్రస్తుతం విశాఖ డెయిరీ వ్యవహారంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిణామాల మధ్య.. వైసీపీకి గుడ్‌బై చెప్పిన ఆడారి.. బీజేపీలో చేరిపోయారు. ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో.. ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. ఆనంద్‌తో పాటు యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, ఇతర బోర్డు డైరక్టర్లు కూడా బీజేపీ గూటికి చేరిపోయారు.

ఆడారి ఆనంద్‌ను పార్టీలో చేర్చుకోవడంపై అయ్యన్నపాత్రుడు అసహనం..

ఇదే ఇప్పుడు విశాఖ జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తోంది. ముఖ్యంగా కూటమి పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఆడారి ఆనంద్‌ను పార్టీలో చేర్చుకోవడంపై.. టీడీపీ సీనియర్ నేత, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. పరోక్షంగా అసహనం వ్యక్తం చేయడం.. ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

టీడీపీ, జనసేనలో చేరేందుకు చాలా ప్రయత్నాలు..

తాను వైసీపీలోనే కొనసాగితే.. విశాఖ డెయిరీ వ్యవహారంలో ఇబ్బందులు తప్పవని గ్రహించిన ఆడారి ఆనంద్.. సడెన్‌గా ఫ్యాన్ పార్టీకి బైబై చెప్పేశారు. టీడీపీ, జనసేనలో చేరేందుకు చాలా ప్రయత్నాలు చేశారు. ఒకప్పుడు టీడీపీలో పని చేసి ఆ తర్వాత వైసీపీకి వచ్చిన ఆనంద్.. మళ్లీ సైకిల్ పార్టీ గూటికి చేరేందుకు చేయని ప్రయత్నాలు లేవ్. ఐతే స్పీకర్ అయ్యనపాత్రుడు.. గుర్రుగా ఉండటంతో అది సాధ్యం కాలేదు.

జనసేనలో చేరేందుకు ప్రయత్నించినా.. చివరి నిమిషంలో బెడిసికొట్టింది. ఆ పార్టీల నాయకత్వాలు సుముఖంగా లేకపోవడంతో బీజేపీని సంప్రదించారు. చివరికి కమలం గూటికి చేరుకున్నారు. ఇదే ఇప్పుడు కూటమి పార్టీలో కొత్త చర్చకు దారి తీస్తోంది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని పార్టీలో చేర్చుకునే అంశంపై.. కూటమి పార్టీల్లో డిస్కషన్ జరుగుతుందని వైజాగ్ పొలిటికల్ టాక్.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని పార్టీలో చేర్చుకొని ఎలాంటి సంకేతాలు పంపిస్తున్నట్లు?

కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక విశాఖ డెయిరీలో ఆర్థిక అవకతవకలపై పలు ఫిర్యాదులు అందాయ్. శాసనసభలోనూ చర్చ జరిగింది. ఈ ఫిర్యాదులపై విచారణకు సభా సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన ఏర్పాటైన సభాసంఘం.. ఈ మధ్య విశాఖ వెళ్లి డెయిరీ అధికారులతో సమావేశమైంది. డెయిరీ వివాదంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని.. పార్టీలో చేర్చుకొని.. జనాలకు ఎలాంటి సంకేతాలు పంపిస్తున్నట్లు అని టీడీపీ నేతలు అంటున్నారు.

వైసీపీకి కూడా ఆయుధంగా మారే అవకాశాలు..

నేరుగా సీఎం చంద్రబాబు దగ్గర స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. ఇదే అంశాన్ని ప్రస్తావించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక ఈ వ్యవహారం.. వైసీపీకి కూడా ఆయుధంగా మారే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. అవినీతి ఆరోపణలు చేసి.. ఇప్పుడు అదే వ్యక్తిని పార్టీలో చేర్చుకుంటున్నారు అంటే.. ఇదేం విధానం అని.. కూటమి సర్కార్‌ను నిలదీసేందుకు వైసీపీకి బలం వచ్చినట్లు అవుతుందనే చర్చ జరుగుతోంది.

ఆడారి ఆనంద్.. బీజేపీలో చేరడం.. ఇప్పుడు ఏపీలో హాట్‌టాపిక్ అవుతోంది. అసలు ఎవరి అండతో ఆనంద్ కమలదళంలో చేరారని నేతలంతా ఆరా తీస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం చక్కబెట్టిన ఆడారి ఆనంద్.. పొలిటికల్ స్కెచ్ చూసి ఇప్పుడు ప్రతీ ఒక్కరు ఆశ్చర్యపోతున్నారు. ఏమైనా ఆయన చేరిక ఇప్పుడు కూటమి పార్టీలోనే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తోంది

## ఎంపీడీవోపై దాడి....

## కడప వెళ్లనున్న పవన్ కల్యాణ్

అన్నమయ్య జిల్లాలో ఓ వైసీపీ నేత దాష్టీకానికి గురైన గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు ప్రస్తుతం కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రేపు (శనివారం) కడప వెళ్లి రిమ్స్ లో జవహర్ బాబును పరామర్శించనున్నారు.

గాలివీడు ఎంపీపీ పద్మావతమ్మ కుమారుడు సుదర్శన్ రెడ్డి ఇవాళ మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి ఎంపీపీ ఛాంబర్ తాళాలు ఇవ్వాలని ఎంపీడీవో జవహర్ బాబును అడిగాడు. ఎంపీపీ వస్తేనే తాళాలు ఇస్తామని జవహర్ బాబు చెప్పడంతో, ఆగ్రహావేశాలకు గురైన సుదర్శన్ రెడ్డి తన అనుచరులతో కలిసి దాడికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలపాలైన జవహర్ బాబును పోలీసులు అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.

కాగా, ఈ ఘటనపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగిపై దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తద్వారా బలమైన సంకేతాలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఆ ఎంపీడీవోకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

అంతేకాకుండా, ఈ వ్యవహారంపై నివేదిక ఇవ్వాలంటూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ను ఆదేశించారు.

## అంబేడ్కర్‌పై కాంగ్రెస్ కపట ప్రేమ

ఇటీవల కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా మాట్లాడిన మాటల్లో 16 సెకండ్ల వీడియోను కట్ చేసి, దురుద్దేశంతో రాహుల్‌గాంధీ డైరెక్షన్‌లో కాంగ్రెస్ శ్రేణులు శివాలెత్తుతున్నాయి. రాజ్యసభలో అమిత్ షా ఒక గంట 32 నిమిషాలు చేసిన ప్రసంగంలో మూడు నిమిషాల 36 సెకండ్లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గురించి మాట్లాడారు. అందులోంచి 16 సెకండ్ల వీడియోను బయటికి తీసి చిలువలు పలువలు చేసి అమిత్‌ను, బీజేపీని బోన్‌లో నిలబెట్టే ప్రయత్నం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు కుటిల యత్నం చేస్తున్నాయి. నెహ్రూ కాలం నుంచి రాహుల్‌గాంధీ వరకు అంబేడ్కర్‌తో పాటు ఎందరో దేశభక్తుల త్యాగాలను వాడుకొని గద్దెనెక్కడం తప్ప కాంగ్రెస్ పార్టీకి ఇంకేమీ తెలియదు. ఆ పార్టీ అన్యాయం చేసిన వాళ్లలో సుభాష్ చంద్రబోస్, శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, అంబేడ్కర్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, బాబూ రాజేంద్రప్రసాద్ వంటి ఎందరో గొప్ప వ్యక్తులు ఉన్నారు.

భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఏనాడూ అంబేడ్కర్‌ను సహించలేదు. దళితుల పక్షాన మొదటి న్యాయశాఖ మంత్రిగా అంబేడ్కర్‌ను నియమించినా, ఆయనకు సరైన గౌరవం ఇవ్వలేదు. సి. రాజగోపాలాచారి, అంబేడ్కర్ రాజీనామా చేస్తున్నారని నెహ్రూకి తెలిసినపుడు.. రాజాజీ పోవడం వల్ల నాకు కొంత నష్టం కానీ, అంబేడ్కర్ వల్ల ఏ లాభం లేదు, పోతే పోనీ! అన్నారు. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి చెందిన మీర్జా అజ్మీర్ బేగ్ తన పరిశోధనలో బయటపెట్టిన అంశం ఏమిటంటే%--% నెహ్రూ మనస్తత్వం వంటపట్టిన కాంగ్రెస్‌వాదులకు అంబేడ్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యుడుగా చేయడం కూడా ఇష్టం లేదు. "296 మంది రాజ్యాంగ సభ సభ్యుల్లో కూడా మొదట అంబేడ్కర్ ఉండాలని నెహ్రూ వర్గం కోరుకోలేదు" అని బేగ్ తన రచనల్లో తేల్చి చెప్పాడు. గాంధీని అంబేడ్కర్‌కు వ్యతిరేకంగా ప్రమోట్ చేసేవారు, గాంధీజీ మరణించిన ఆరు సంవత్సరాల తర్వాత బాబాసాహెబ్ రాజ్యసభలో మాట్లాడుతూ గాంధీజీ గురించి వ్యక్తం చేసిన భావాలను తెలుసుకోవాలి. దళితుల పేరిట రూ.20 కోట్ల స్కీమును ప్రారంభించి, దానికి గాంధీజీ పేరు పెట్టాలని బాబాసాహెబ్ కోరుకున్నాడు. అంటరానితనం పట్ల నెహ్రూ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, 370 ఆర్టికల్ భారత సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తుందని ఆనాడే అంబేద్కర్ చెప్పాడు. కానీ ఏనాడూ అంబేద్కర్ మాటను నెహ్రూ, ఆయన నడిపే కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదు, పైగా ఘోర అవమానం చేశారు.

పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో మహాత్మాగాంధీ, మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఫోటోలను పెట్టారు. కానీ అంబేడ్కర్ ఫోటోను పెట్టడానికి ఆ పార్టీకి మనస్కరించలేదు. భారతీయ జనతా పార్టీ మద్దతుతో ఏర్పడిన వీపీ సింగ్ ప్రభుత్వం అంబేడ్కర్ ఫోటోను ఆవిష్కరించింది. బతికుండగానే 'భారతరత్న' పురస్కారాలను ప్రకటించుకున్న నెహ్రూ, ఇందిరలు... బాబాసాహెబ్ చనిపోయిన తరువాత కూడా 'భారతరత్న' ప్రకటించడానికి ఇష్టపడలేదు. కాంగ్రెసేతర ప్రభుత్వం బాబాసాహెబ్‌కు భారతరత్న ప్రదానం చేసింది. ఎప్పుడూ బాబాసాహెబ్‌ను కాంగ్రెస్ పార్టీ భారత సమాజం నుంచి దూరం పెట్టాలనే ప్రయత్నమే చేసిందని 'పటేల్ ఏ లైఫ్' అన్న పుస్తకంలో రాజమోహన్ గాంధీ స్పష్టంగా తెలిపారు.

భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించిన అంబేడ్కర్‌ను కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ కలిసి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యేటట్లు చేశారు. 'ఇండియా ఆఫ్టర్ గాంధీ' అన్న పుస్తకంలో ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ 112వ పేజీలో ఈ విషయాలన్నీ వివరించాడు. బాబాసాహెబ్ మొదటిసారి ముస్లిం లీగ్ తరపున సంయుక్త బెంగాల్‌లో నిలబడితే 1.5 లక్షల ఓట్ల తేడాతో కాంగ్రెస్ ఓడించింది. రెండోసారి 1954లో మహారాష్ట్రలోని బండారా ఉప ఎన్నికలో బాబాసాహెబ్ పోటీకి దిగితే, అంబేడ్కర్ అనుచరుడైన నారాయణ్ కాజ్రోల్‌కర్‌ను ఆయనపై పోటీకి నిలబెట్టి కమ్యూనిస్టు పార్టీ మద్దతుతో 17,153 ఓట్ల తేడాతో ఘోరంగా ఓడించారు. ఇంకా ఘోరమైన విషయం ఏమిటంటే 1970లో ఇందిరాగాంధీ ప్రభుత్వం కాజ్రోల్‌కర్‌కు పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేసింది. అప్పటివరకు డాక్టర్ బాబాసాహెబ్‌కు ఒక్క అవార్డు కూడా ఇవ్వలేదు.

బాబాసాహెబ్ పట్ల ఇన్ని దురాగతాలకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ, ఈ రోజు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తోంది. ఆఖరికి బహుజన నాయకుడైన సీతారామ్ కేసరిని పార్టీ అధ్యక్షునిగా నియమించి, చివరికి ఆయనను బాత్రూంలో బంధించి సోనియా గాంధీ పార్టీని స్వాధీనం చేసుకున్నది. దళిత నాయకుడైన



బాబు జగ్జీవన్‌రామ్‌ను కాంగ్రెస్ పార్టీ, ఇందిరాగాంధీ అనేక అవమానాలకు గురి చేశారు. సిక్కుల్లో దళిత వర్గానికి చెందిన మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు... రాజ్యాంగం ప్రకారం ఆమోదితమైన ఒక చట్టపు కాగితాన్ని ఆయన చేతిలో నుంచి లాక్కొని, ఏ పదవిలో లేని రాహుల్‌గాంధీ మీడియా ముందే చించేశాడు. అటువంటి రాహుల్‌కు రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత ఉందా?

బతికున్నప్పుడు అంబేడ్కర్‌ను వేధించిన కాంగ్రెస్, ఇప్పుడూ అదే మార్గంలో నడుస్తోంది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగం మార్చేస్తారంటూ రాహుల్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీపై దుష్ప్రచారం చేసింది. రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన ఎన్నో రాష్ట్ర ప్రభుత్వాలను తన స్వార్థ రాజకీయాల కోసం నిర్దాక్షిణ్యంగా కూలగొట్టిన కాంగ్రెస్ పార్టీని, దేశానికి ఎమర్జెన్సీ విధించి, చీకటి రోజులు తెచ్చిన ఇందిరాగాంధీని ఈ దేశం మరవలేదు. కానీ అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువల్ని దుర్మార్గంగా తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు రోజూ రాజ్యాంగం గురించి, అంబేడ్కర్ గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉంది. 2000 సంవత్సరానికి ముందు విస్తృత స్థాయిలో మీడియా లేదు. అప్పుడు ప్రభుత్వాలు చెప్పిందే ప్రజలు నమ్మాల్సిన పరిస్థితి. నేడు ఆధునిక యుగం. ఎవరు ఎటువంటి అబద్ధాలకు, దుష్ప్రచారాలకు పాల్పడినా, వాటిని ఇట్టే బయటపెట్టేస్తోంది సోషల్ మీడియా. అందుకే ఈ యుగంలో కాంగ్రెస్ ఆటలు సాగవని, ఆ పార్టీ పెద్దలు గుర్తించాలి.

## సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండండి...విజయవాడ పోలీసు కమిషనర్ ఎస్వి రాజశేఖర్ బాబు



**విజయవాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 27 పల్లె వెలుగు** సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలుగు అనర్థాలు, వాటిని అరికట్టడానికి అవసరమైన జాగ్రత్తల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు పర్యవేక్షణలో మరియు ఆధ్వర్యంలో లక్కిరెడ్డి బాలిరెడ్డి కళాశాల విద్యార్థులు, విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్, సైబర్ సిటిజన్ యాప్, డ్రగ్స్ వంటి అంశాలపై అవగాహన కలిగించడం జరిగింది. సైబర్ నేరాల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో, సైబర్ నేరాలు జరగకుండా అవగాహన కల్పించడమే సైబర్ సురక్షిత సమాజ నిర్మాణానికి మార్గమని కమిషనర్ వివరించారు. నేను గతంలో ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశాను. మళ్లీ ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా ఏరోస్పేస్ ల్యాబ్‌ను సందర్శించాను. టెక్నాలజీని పోలీసుల పనిలో సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు.అదనంగా, టెక్నాలజీ విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో సైబర్ నేరాలను అరికట్టడానికి యాప్‌లు, డిజిటల్ సాధనాలు రూపొందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తమ జ్ఞానం, సృజనాత్మకతను సమాజానికి ఉపయోగకరంగా మలచాలని ఉద్బోధించారు.

యువత డ్రగ్స్ వినియోగం కారణంగా జీవితాలు నాశనం అవుతున్నాయని, ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కమిషనర్ స్పష్టంగా తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ఈగల్ అనే ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేసి, ఉక్కు పాదంతో డ్రగ్స్‌పై దాడి చేపట్టారని అన్నారు.

### డ్రోన్స్ ద్వారా పర్యవేక్షణ

ప్రతి పాఠశాల, కళాశాల వద్ద ఉదయం, సాయంత్రం డ్రోన్స్ కెమెరాల ద్వారా ఈవ్ టీజింగ్ నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థినులు అఘాయిత్యాల బారిన పడకుండా వారి భద్రతను పర్యవేక్షించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐ.పి.ఎస్. మనీషా, ఏ.డి.సి.పి. టాస్క్ ఫోర్స్ శ్రీనివాసరావు , మైలవరం ఏ.సి.పి. ప్రసాద రావు, ఇన్స్పెక్టర్లు చంద్ర శేఖర్, గిరిబాబు, కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు, ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. సుమారు 3500 మంది విద్యార్థులు, విద్యార్థినులుపాల్గొన్నారు

# విద్యుత్ చార్జీల పెనుభారాన్ని తగ్గించండి



**-సృష్టించిన సంపద ఎవరి జోబుల్లోకి పోయిందో చెప్పండి**

**-మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి ఎమ్మెల్సీ ఇసాక్ బాష**

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 27 . పల్లె వెలుగు**):రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 6నెలల వ్యవధిలోనే రెండు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై కరెంటు చార్జీల బాదుడును పెంచిందని, పెంచిన కరెంట్ చార్జీలను కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నంద్యాల నియోజకవర్గంలో శుక్రవారం వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యర్తలు, విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున నంద్యాల పట్టణం సాయిబాబ నగర్ ఆర్చ్ నుండి ర్యాలీగా తరలి వచ్చి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈ సుధాకర్ కుమార్ కు పెంచిన చార్జీలను తగ్గించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అలాగే స్థానికంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజల వద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచమని మోసపు వాగ్దానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న 6నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై దాదాపుగా 15485కోట్ల అదనపు భారాన్ని మోపడం దారుణం అన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీల బాదుడుపై పోరాటానికి సిద్ధం అయ్యామన్నారు. విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారని తెలిపారు. ఎన్నికల సందరరేగా చంద్రబాబునాయుడు అనేక సభల్లో జగన్మోహన్ రెడ్డి బాదుడే బాదుడని వెటకారంగా మాట్లాడటాన్ని ప్రజలు గమనించారిని, అయితే నేడు చంద్రబాబు పెంచిన విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు కాదా అని సూటిగా ప్రశ్నిస్తున్నామని ఎద్దేవాచేశారు. కరెంటు చార్జీలు పెంచనే పెంచం సంపద స ృష్టిస్తాం.. ఆ డబ్బుతో కరెంటు బిల్లుల భారాన్ని తగ్గిస్తామని చెప్పిన మాటలు ఎక్కడికి పోయాయో చెప్పాలన్నారు. సంపద స ృష్టి స్థామన్న టీడీపీ నాయకులంతా సంపద స ృష్టించుకుంటున్నారని, రాష్ట్ర ప్రజలకు సంపద స ృష్టిస్థానరని ప్రజలు నమ్మి ఓట్లు వేసి మోసపోయారని, అలాగే సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా నీకు 15వేలు, నీకు 15వేలు, నీకు 18వేలు, నీకు 18వేలు అంటూ చెప్పిన పథకాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే నాడు చంద్రబాబు నాయుడు వాటిని పగులగొట్టండని పిలుపు నిచ్చారని, నేడేమో స్మార్ట్ మీటర్లను బిగించుకోండని చెప్పడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. 200 యూనిట్లు ఉచితంగా పేదలకు ఇస్తామని చెప్పి విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్నారని గుర్తుకు చేశారు. ప్రజలకు ఎన్నికల సందరరేగా ఇచ్చిన హామీలను వాగ్దానాలను



అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంపద స ృష్టిస్తున్న సంపద ఎక్కడికి పోతున్నది, ఎవరి జేబుల్లోకి పోతున్నదో చెప్పాలన్నారు. రైతన్నలకు గిట్టుబాటుధరను కల్పించండని రైతన్నలు రోడ్డునెక్కారని, టీడీపీ కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పెన్షన్ల పరిశీలన పేరుతో అనేక పెన్షన్లను తొలగించే ప్రక్రియను చేపడుతున్నారని ఇది సరికాదన్నారు. డైవర్షన్ రాజకీయాలను చేస్తూ ప్రజలను ప్రక్కదారి పట్టించేందుకు టీడీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ మోసపు మాటలను నమ్మరని, ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలను తిరస్కరిస్తున్నారని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ... అపద్దపు వాగ్దానాలతో ప్రజలు మోసపోయారని, కనువిప్పుకలిగిందన్నారు. తమ్ముల్లూ విద్యుత్ చార్జీలు పెంచమని అనేక సభల్లో చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడికి పోయాయని ఎద్దేవా చేశారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని చెప్పి ఘోరంగా వైపల్యం చెందిందన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసేందుకు, ప్రజలతో వెన్నంటి ఉంటామని, పెంచి విద్యుత్ చార్జీలను తగ్గించేవరకు తమ పోరాటాలు ఆగవన్నారు. ఈ కార్యక్రమంలో పి పి మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ , వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు సువర్ణ అవకాశం.



**బేతంచెర్ల డిసెంబర్ 27 పల్లె వెలుగు.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ఈనెల 24 వరకు 6 వందల రూపాయలు తత్కాల్ ఫీజుతో ప్రభుత్వం సువర? అవకాశం కల్పించిందని, భాగ్యోదయ హైస్కూల్ చైర్మన్ కానాల నాగలక్ష్మి దేవి తెలిపారు. కేవలము ఐదు నెలల్లోగా 10 వతరగతి,ఇంటర్మీడియట్ కోర్సులు పూర్తి చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సర్టిఫికెట్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అన్ని రకాల కోర్సులకు.గుర్తింపు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతించిందని ఆమె తెలిపారు. జిల్లాలోని అర్హులైన వారు అందరూ ఈ సువర? అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు 9394239596. సంప్రదించవచ్చు అన్నారు.

# మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ ఘన నివాళి

**-బాల అకాడమీ**



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 27 . పల్లె వెలుగు** :అవిశ్రాంత యోధుడు ఆర్థిక సంస్కరణల రూపశిల్పి నిరాడంబరుడు మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ 92 సంవత్సరాల వ యస్సులో అస్వస్థతకు గురై కన్ను మూశారు.పేరులోనే కాక వ్యక్తిత్వం లోను మనోహరాన్ని నిలుపుకున్న మన ప్రియతమ నేత ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్.ఘననివాళి అర్పించే సందరరేగా బాల అకాడమీ విద్యా సంస్థలో సంతాప సభ నిర్వహించడం జరిగింది.ఈ సంతాపసభలో బాల అకాడమీ విద్యా సంస్థ కరస్పాండెంట్ రవీంద్రనాధ్ ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొని మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు, ఆయన జీవితం, వ్యక్తిత్వం మనందరికి ఆదర్శం అని విద్యార్థులకు తెలియజేశారు.ఈ సంతాప సభలో బాల అకాడమీ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు.



# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు



**-మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి**

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 27 . పల్లె వెలుగు**):భారత మాజీ ప్రధాని గొప్ప ఆర్థిక సంస్కరణ వేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మ ృతి దేశానికి తీరనిలోటని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గ ృహంలో దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మ ృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి వారు చేసిన సేవలను ఈ సందరరేగా కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మనో మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణ వేత్తగా ప్రధానిగా అనేక గొప్ప సంస్కరణలను చేపట్టి అవనికపై భారతదేశ చిత్రపటాన్ని అభివ ృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాల వరుసలో నిలువ పెబెట్టాడని భారతదేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చాడని కొనియాడారు. భారత దేశంలో విదేశీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం, వీరు చేపట్టిన అనేక ఆర్థిక సంస్కరణలని, అంతేకాక భారతదేశాన్ని సూపర్ పవర్ దేశంగా అభివ ృద్ధి చెందేందుకు డాక్టర్ మన్మోహన్ సింగ్ క ృషి ఎంతైనా ఉందని తెలిపారు. దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారత్ ను అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలబెట్టాయనుటలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. డా. మన్మోహన్ సింగ్ అధికారంలో ఉన్న



10 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ప్రధానంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలకు జీవనభ ృతి కల్పించారని తెలిపారు. ఇలా అనేక గొప్ప కార్యక్రమాలను చేపట్టిన మాజీ ప్రధాని ఆర్థికవేత్త డాక్టర్ మోహన్ సింగ్ మ ృతి దేశానికి తీరనిలోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి పి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, దాల్మిల్ అమీర్, కౌన్సిలర్ చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ ,కిరణ్ కుమార్ ,టివి రమణ, శంకర్ నాయక్, రాజా ,నాగరాజు, రామక ృషా?రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విజయోత్సవాలలో భాగంగా నందమూరి నగర్ లో పతావిష్కరణ

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 27 .పల్లె వెలుగు** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల లో భాగంగా నందమూరి నగర్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ పతావిష్కరణ గావించడం జరిగింది.నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్ హుస్సేన్ సా అధ్యక్షతన జరిగిన జెండావిష్కరణ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ హాజరై మాట్లాడుతూ నాడు స్వాతంత్రం కొరకు పోరాడుతూ బ్రిటిష్ వారి చేతిలో మనవారు పడుచున్న మారణకాండకు .హింసకు. బానిసత్వానికి. అణచివేత ధోరణికి. అత్యాచారానికి. హత్యలకు. ఎదురు నిలిచేందుకు ఒక ఎర్ర జెండా ఉండాలని సిపిఐ ని 1925 డిసెంబర్ 26న ఆ మహానుభావులు స్థాపించి నేటికీ 100 సంవత్సరముల లోకి అడుగు వేసింది

భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ ని నాటి యోధులను తలుస్తూ దేశవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల విజయోత్సవాలను సిపిఐ శ్రేణులు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు .ఈ పతావిష్కరణ కార్యక్రమంలో నందమూరి నగర్ సిపిఐ నాయకులు మా భాష. ఇస్మాయిల్. నాయక్. రహిమాన్. ఆనంద్ .ఖలీల్. మధు. నారాయణ. భాష. రాము .హుస్సేన్ .తదితరులు పాల్గొన్నారు



## డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 27 . పల్లె వెలుగు** :భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఏఐసీసీ మెంబర్ జంగిటి లక్ష్మినరసింహ యాదవ్ అన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ పార్టీలో ఎనలేని సేవలు చేశారు.ఆర్థిక సంస్కరణల రూపశిల్పి: 1991లో ప్రధాని పీవీ నరసింహారావు కేబినెట్లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ , దేశంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి, భారత ఆర్థిక వ్యవస్థను గ్లోబల్ ఎకానమీగా తీర్చిదిద్దారు.ప్రధానిగా పదేళ్లు: 2004 నుండి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించారు. ఈ కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేయడంలో, అభివ ృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు భారత రాజకీయాల్లో చిరస్మరణీయాలు. ఆయన సాదాసీదా జీవనశైలి, అచంచలమైన నిష్ట, ప్రజల శ్రేయస్సు కోసం చేసిన క ృషి ఎప్పటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తాయి.ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయనకి ఘనమైన నివాళులర్పిస్తున్నా.



## కొండూరుకు ఉత్తమ వ్యక్తిత్వ పురస్కారం

**తిరుపతి . డిసెంబర్ 27 .పల్లె వెలుగు** తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధి విందూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత, కొండూరు వెంకటేశ్వరరాజుకు బెస్ట్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, వజీర్ గంజ్






పట్టణానికి చెందిన ఆలిండియా సేవా సంస్థ శాంతి ఫౌండేషన్ వారు 2024 సంవత్సరం ముగింపు సందరరేగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఇందుకు సంబంధించిన ద ృవపత్రాన్ని శాంతి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సునీల్ కుమార్ ఆనంద్ శుక్రవారం అంతర్జాలం ద్వారా వెంకటేశ్వరరాజుకు అందజేశారు. ఈ సందరరేగా పలువురు అభినందించారు.

## పోరుబాటతో ప్రజా సమస్యలపై పోరాడతాం - మాజీ ఎమ్మెల్యే

**- విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ**

**- బైక్ ర్యాలీకి అనుమతించని పోలీసులు**

**ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం**




**ఆత్మకూరు, డిసెంబర్27 పల్లె వెలుగు** సూపర్ సిక్స్ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేలా పాలన సాగిస్తుందని, ప్రజావ్యతిరేక విధానాలను చేపట్టే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరుబాటతో పోరాడుతామని శ్రీశైలం నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యుత్ చార్జీల పెంపుకు కూటమి ప్రభుత్వ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తు మాజి ఎమ్మెల్యే శిల్పా, వైసిపి నాయకులు బుడ్డా శేషారెడ్డి, అహ్మద్ హుశేస్లు వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పోరుబాటు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. పోరుబాటలో భాగంగాబైక్.ర్యాలీకిపోలీసులు అనుమతించకపోవడంతో వైసిపి నాయకులకు వాగ్వాదం జరిగింది. వైసిపి పార్టీ కార్యాలయం నుంచి గౌడు సెంటర్, రఘునాథ్ సెంటర్, సంద్యాల టర్నింగ్ మీదుగా విద్యుత్ కార్యాలయాన్ని చేరుకొని నిరసన

తెలియజేశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ భూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ప్రజలనుతెలియజేశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ భూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. సూపర్ సిక్స్ ప్రజలను మభ్యపెట్టి ఆపథకాల ఊసే లేదన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి ఇష్టానుసారంగా పాలన సాగిస్తే సహించేది లేదని, ఓడినా, గెలిచినా అండగా ఉండి ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి తీర అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెనుభారం మోపాలని చూస్తే ఊరుకోమని, కూటమి ప్రభుత్వం తన ప్రయత్నాన్ని మాసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ కూడా ఇంత వరకు వేయలేదని వాటిపై కూడా పోరాటాలు చేసి కూటమి ప్రభుత్వ సయవంచన పాలసను ప్రజలకు బట్టబయలు చేస్తామని అన్నారు. ఓడినా, గెలిచినా అన్ని వేళల అందుబాటులో ఉండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని వైసిపి ఆందోళన.

**సూపర్ సిక్స్ పథకాల అమల్లో కూటమి ప్రభుత్వం విఫలం.**

**విద్యుత్ ఛార్జిల పెంపు సామాన్యులపై పెనుభారం.**

**ఎస్సీ ఎస్టీలకు రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలి.**

**డాక్టర్ సుధీర్ ధార. వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త.**



**నందికొట్కూరు డిసెంబర్ 27 పల్లె వెలుగు** గత ఎన్నికలలో ఎన్డీఏ కూటమి చంద్రబాబు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలకు మోసపూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై పెను భారం మోపి , ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేసిందని వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దార కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. శుక్రవారం వైసిపి పార్టీ ఆదేశాల మేరకు వైసిపి రాష్ట్ర యువజన నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సూచనలతో నియోజవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ ధార ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు కార్యకర్తలు విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్ఆర్సిపి పోరు బాట కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ చేపట్టారు. ముందుగా పటేల్ సెంటర్ నుండి పెంచిన విద్యుత్ చార్జీ వెంటనే తగ్గించాలని, సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండ కడుతూ పలు నినా దాలు చేస్తూ ర్యాలీగా విద్యుత్ కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం కార్య క్రమాన్ని ఉద్దేశించి వైసిపి నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుదీర్ ధార మాట్లా డుతూ మోసపూరిత వాగ్దానాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిం దని, ఇచ్చిన హామీల నెరవేర్చకపోగా విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై పెను భారం అవుతుందని ఆయన ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాల హామీలు ఏమె నాయని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల పక్షాన నిల బడి ప్రజా పోరు తప్పదని ఆయన హెచ్చరించారు. అనంతరం పెంచిన విద్యుత్ ఛార్జిలు వెంటనే తగ్గించాలని ఏడిఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జడ్పీటీసీలు జగదీశ్వర్ రెడ్డి, సోముల సుధాకర్ రెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్, వైసిపి సీనియర్ నాయకులు బద్దుల శ్రీకాంత్,ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షులు కోకిల రమణారెడ్డి, కౌన్సిలర్ షేక్ నాయబ్,మాజీ జెడ్పిటిసి సభ్యులు పుల్యాల నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుజ్జుల రమేష్ నాయుడు,టీ నాగరాజు,లోకేశ్వర్ రెడ్డి,దుద్యాల సుధాకర్, మాజీ కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ జబార్,బన్నూరు సింగిల్ విండో చైర్మన్ వై.వి రమణ, ముస్లిం మైనార్టీ జిల్లా ఇంచార్జ్ అబు బుకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరు మల రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు మార్కెట్ రాజు,ఉపేందర్ రెడ్డి, చింత విజ్జి, మాధురి గౌడ్, సులోచనమ్మ, ఓల్డ్ బి ఎస్ ఆర్ టీం సభ్యులు అబ్దుల్లా, సర్పంచ్ పేరు మల్ల శేష న్న,ఎంపిటిసిలు సర్పంచులు మరియు మండల కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు.

### గుర్తుతెలియని శవాల లభ్యంపై విచారణ

**కొత్తపల్లి: డిసెంబర్ 27 పల్లె వెలుగు)** మండలంలోని క ృషా?నది పరివాహక ప్రాంత వెంట లభ్యమైన గుర్తుతెలియని శవాల ఆచూకీ కోసం ఆత్మకూరు సీఐ సురేష్కుమార్ రెడ్డి శుక్రవారం ఎస్ఐ. ఎం.కేశవతో కలసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈనెల 5 వతేదిన వీరభద్రదుర్గం చీమలతిప్పలో, 23 వ తేదిన ముసలిమడుగు గ్రామ శివారుల్లో రెండుచోట్ల గుర్తుతెలియని మగ శవాలు లభ్యమయ్యాయన్నారు. ఆ శవాలు ఎవరివి అన్న విషయం ఇంతవరకు తెలియలేదన్నారు. దీంతో శుక్రవారం క ృషా?నది పరివాహక ప్రాంతమైన వీరభద్ర దుర్గం. చీమలతిప్ప, జానాలగూడెం, బలపాలతిప్ప, సిద్ధేశ్వరం, సంగమేశ్వరం, కపిలేశ్వరం, ఎర్రమఠం, మాడుగుల, ముసలిమడుగు గ్రామాలలో విచారణ చేశామన్నారు. తీరం వెంట ఉన్న మత్స్యకారులను క్షుణ?ంగా విచారించామన్నారు. వారు ఎవ్వరు ఈ మ ృతదేహాలు మాకు సంబంధించినవి కావని సమాధాన మిచ్చారన్నారు. అయిన త్వరలోనే ఈ మ ృతదేహాలు ఎవరివన్నది. మ ృతికి గల కారణాలను గుర్తిస్తామన్నారు.

## అటవీ సంరక్షణ అందరి బాధ్యత

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 27 .పల్లె వెలుగు** అటవీ సంపదను సంరక్షించుకుంటూ వన్యప్రాణులను కాపాడుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పచ్చర్ల ఎకో టూరిజమ్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణాతో కలిసి జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, నంద్యాల, ఆత్మకూరు అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు నాగమనేశ్వరి, సాయిబాబా, అనురాగ్ మీనా, అబ్దుల్ రవూఫ్, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అటవీ సంరక్షణలో భాగంగా అటవీ సంపద ఉత్పత్తులను కాపాడుకుంటూ వన్యప్రాణులను కూడా సంరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బనగానపల్లి రేంజ్ లోని మంగంపేట తండాలోనీ ఫారెస్ట్ భూములను పేద ప్రజలకు డి-పట్టాలు ఇవ్వడంపై ఫారెస్ట్ అధికారులు అభ్యంతరాలు తెలపడంతో రెవెన్యూ అధికారులతో పర్యవేక్షించి తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. బండి ఆత్మకూరు రేంజ్ పరిధిలోని అడవులకు ఆనుకొని ఉన్న గ్రామాల్లో అటవీ ప్రదేశంలోనికి ప్రవేశించకుండా రెవెన్యూ, ఫారెస్ట్ భూ వివాదాల పరిష్కారానికి జాయింట్ సర్వే నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని జెసి, ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బండి ఆత్మకూరు మండలంలోని ఓంకారేశ్వర దేవాలయం సిబ్బంది అటవీ ప్రదేశాలలో చెట్లను నరికివేయడమే కాకుండా అనేక చెత్తపదార్థాలను అటవీ ప్రాంతంలో వేస్తున్నారని కలెక్టర్ ద ృష్టికి తీసుకురాగా ఆలయ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.లి

నల్లమల అటవీ ప్రాంతంలోని పెచ్చేరువు గూడెంకు సంబంధించిన గిరిజనులకు 2020 సంవత్సరంలో డి.పట్టాలిచ్చినప్పటికీ సాగు చేసుకునేందుకు అటవీ అధికారులు అనుమతులు ఇవ్వాలని ఆత్మకూరు డిఎఫ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గిరిజనలు సాగు చేసుకుంటున్న భూముల్లో బోర్లు వేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని అటవీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

లిఅటవీ భూములతో పాటు, వన్య ప్రాణులను కాపాడుకోవడం మనందరి భాధ్యతని అటవీ సంపద స్మగ్లింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా అన్నారు. ఇందుకు పోలీసు, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఎస్సీ కుల గణన పై అభ్యంతరాలు ఉంటే తెలపండి.

**వార్డు సచివాలయం యందు ప్రదర్శన.**

**31వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరణ.**

**మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ.**



**నందికొట్కూరు డిసెంబర్ 27 పల్లె వెలుగు** ఏపీ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్సీ కుల గణన పై సోషల్ ఆడిట్ నిర్వహించుటకు వార్డు సచివాలయాల యందు ఎస్సీ కుల గణన వివరాలను ప్రదర్శన చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ తెలిపారు. శుక్రవారం పత్రిక ప్రకటనలో కమిషనర్ ఎస్ బేబీ మాట్లాడుతూ ఎస్సీ కుల గణనపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 31 తేదీ లోపల అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. కావున వార్డు సచివాలయమునకు వెళ్లి మీకు సంబంధించిన వివరాలను సరిచూచుకోవాలని ఆమె తెలియజేశారు. అనంతరం జూన్ 6న అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్ర విచారణ అనంతరం కులగణనపై తుది వివరాలను వార్డు సచివాలయం నందు ప్రదర్శించడం జరుగుతుందని కమిషనర్ వెల్లడించారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ ఆత్మకు శాంతి కలగాలి కమిషనర్.



**బేతంచెర్ల డిసెంబర్ 27( పల్లె వెలుగు** బేతంచెర్ల నగర పంచాయితీ కార్యాలయం నందు కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ స్వర్గస్తులు అయిన సందర్భంగా వారి ఆత్మకు శాంతి కలగాలని, కార్యాలయ సిబ్బంది మరియు మోప్మా సిబ్బంది ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. అదే విధంగా బేతంచెర్ల పట్టణ పరిధిలోని ప్లంబర్లు,కార్పెంటర్లు , ఎలక్ట్రిషియన్లు, ఏసీ,టీవీ, గీసర్,రెఫ్రిజిరేటర్,వాషింగ్ మిషన్ రిపేర్ చేసేవారు,బ్యుటీషియన్ పెయింటర్ మొదలైన సేవలందించే వారికి, ఆయా రంగాల్లో నైపుణ్యాభివ ృద్ధి సంస్థ ద్వారా వ ృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందనిబేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ తెలిపారు. ఆయా రంగాల్లో శిక్షణ ఇచ్చిన అనంతరం శిక్షణ సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు, జీవనోపాధి కూడా కల్పించడం జరుగుతుందని శుక్రవారం తెలియ జేశారు..ఆయా రంగాల్లో శిక్షణకు ఆసక్తి కల వారు ఈనెల(డిసెంబర్) 30వ తేదీ లోగా నగర పంచాయితీ కార్యాలయంలోని, మెప్మా కార్యాలయంలో తమ వివరాలను నమోదు చేసుకో వాలని సూచించారు. వివరాలకు కార్యాలయంను సంప్రదించి, పూర్తి వివరాలను తెలుసుకోవాలని తెలిపారు, (సెల్ నంబర్లు 79016 10365, 79016 10369.)

**ఆరు నెలల్లో ప్రజలపై 1585 కోట్ల విద్యుత్ భారం మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**

**ప్రజల పక్షాన పోరాటాలు చేస్తాం మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**




**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 27 పల్లె వెలుగు** మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని

మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు విద్యుత్ చార్జీలు పెను భారాన్ని తగ్గించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని కార్యాలయం నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం విద్యుత్ శాఖ అధికారికి విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజల వద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచమని మోసపు వాగ్దానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న 6నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై దాదాపుగా 15485కోట్ల అదనపు భారాన్ని మోపడం దారుణం అన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీల బాదుడుపై పోరాటానికి సిద్ధం అయ్యామన్నారు. విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారని తెలిపారు. రైతన్నలకు గిట్టుబాటుధరను కల్పించండని రైతన్నలు రోడ్డునెక్కారని, టీడీపీ కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పెన్షన్ల పరిశీలన పేరుతో అనేక పెన్షన్లను తొలగించే ప్రక్రియను చేపడుతున్నారని ఇది సరికాదన్నారు. డైవర్షన్ రాజకీయాలను చేస్తూ ప్రజలను ప్రక్కదారి పట్టించేందుకు టీడీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ మోసపు మాటలను నమ్మరని, ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలను తిరస్కరిస్తున్నారని పేర్కొన్నారు.

అపద్దపు వాగ్దానాలతో ప్రజలు మోసపోయారని, కనువిప్పుకలిగిందన్నారు. తమ్ముల్లూ విద్యుత్ చార్జీలు పెంచమని అనేక సభల్లో చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడికి పోయాయని ఎద్దేవా చేశారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని చెప్పి ఘోరంగా వైపల్యం చెందిందన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసేందుకు, ప్రజలతో వెన్నంటి ఉంటామని, పెంచి విద్యుత్ చార్జీలను తగ్గించేవరకు తమ పోరాటాలు ఆగవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు గజ్జల రాఘవేంద్ర రెడ్డి అమర్నాథ్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి వైకాపా రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి వైకాపా నాయకులు కుమార్ రెడ్డి కౌన్సిలర్లు జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు వైకాపా నాయకులు, కార్యకర్తలు గంగుల అభిమానులు పాల్గొన్నారు .

## నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తు చేసుకోండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 27 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రకాలైన సేవలు అందించే వారి కోసం అందిస్తున్న నైపుణ్యాభివ ృద్ధి శిక్షణకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషన్లు, ఏ.సి రిపేరు, గీజర్ రిపేరు, టీవీ రిపేరు, రెఫ్రిజిరేటర్ రిపేరు, వాషింగ్ మెషిన్ రిపేరు చేసే వారు, బ్యూటిషన్ (పురుషులు మరియు స్త్రీలు), మొదలగు సేవలు అందించే వారికి, నైపుణ్యభివ ృద్ధి శిక్షణ ఎన్ ఎస్ డి సి ద్వారా శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ తో పాటు, హెూమ్ ట్రైయాంగిల్ ప్లాట్ ఫారం ద్వారా వీరిని %ాచీదీూా=ణ% ఆన్ బోర్డు చేయుట ద్వారా జీవనోపాధి కల్పించబడునని తెలిపారు. కావున పైన తెలిపిన సేవలు అందించే ఆసక్తి కలిగిన అభ్యర్థులు 27/12/2024 నుండి 30/12/2024 తిరుపతి మున్సిపాలిటీ లో మెప్మా కార్యాలయమును సంప్రదించాలని తెలిపారు. వివరాలకు ఈ నంబర్లకు కాల్ 8639647655, 8639649420 చేయాలని తెలిపారు. రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు జిరాక్స్ జాతపరచాల్సి ఉంటుందని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.

## శివప్రసాద రావు కు ఆళ్ళగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఎ పి పి గా అదనపు బాధ్యతలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 27, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ 5వ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివ ప్రసాదరావు ఆళ్ళగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అదనపు బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. ఇంతకు ముందు ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంచార్జీ గా వున్న నంద్యాల అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఎ పి పి గోపాలక్రిషా? రెడ్డి స్థానం లో బత్తిని శివ ప్రసాదరావు ను అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఇంచార్జి బాధ్యతలును అప్పగిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు. బత్తిని శివ ప్రసాదరావు ఆళ్ళగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించడంతో ఆయనకు పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు జనసేన నాయకులు ఇరిగెల బ్రదర్స్

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 27 పల్లె వెలుగు** మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మ ృతి చెందడం భారతదేశానికి తీరని లోటు అని జనసేన పార్టీ నాయకులు ఇరిగేల రామ పుల్లారెడ్డి సిబ్బంది వ్యక్తం చేశారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు ఇరిగేల రాంపుల్లారెడ్డి, రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి దశ దిశ చూపిన మహనీయుడుగా రాజకీయాలలో దూరద ృష్టి ఉన్న అతి కొద్ది మంది నాయకులలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరిని భారతదేశ మాజీ ప్రధానిగా ఆయన సేవలు ఎప్పటికీ చిరస్మనీయంగా నిలుస్తాయని వారు కొనియాడారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ధర్నా



**డోన్ పల్లె వెలుగు , డిసెంబర్ 27** పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు డోన్ పట్టణం నందు కరెంటు బోర్ బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కరెంట్ ఆఫీస్ నందు నిరసన ర్యాలీ చేసి కరెంట్ డిఇ కి మెమరాండం సమర్పించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను ఏర్పాట్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలను తగ్గించాలని, వైయస్సార్ పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ చైర్మన్ సప్త శైల రాజేష్, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్, నంద్యాల జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, బేతంచర్ల ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, ప్యాపిలి మండలం ఇన్చార్జి మెట్టుపల్లి వెంకటేశ్వర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు, జడ్పిటిసి రాజ్ కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సోమేశ్ యాదవ్, కౌన్సిలర్లు ఎంపీటీసీలు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు

**పాములపాడు డిసెంబర్ 27 పల్లె వెలుగు** – మండల కేంద్రమైన పాములపాడులో, దివంగత నేత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్.షేక్షావలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం లు ప్రజా సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు- ఎస్.షేక్షావలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు యన్.అబ్రహం లు మాట్లాడుతూ దివంగ నేత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు గొప్ప ఆర్థిక సంస్కర్త ,దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి దేశాభివృద్ధికి పాటుపడిన గొప్ప ఆర్థిక సంస్కర్త,మరియు గొప్ప గొప్ప మంచి చట్టాలను తీసుకొచ్చిన ఘనత కూడా ఆయనదే. సమాచార హక్కు చట్టం-2005 , గ్రామీణ ఉపాధి హామీ పథకం-2025,మరియు ఆహార భద్రత చట్టం వంటి చట్టాలు రావడానికి కారకులు ఆయనే అని అన్నారు.నిజాయతీ, ఎటువంటి విమర్శలకు తావు లేకుండా నిరాడంబరుడు అని అన్నారు. ఎలాంటి నాయకులును భవిషత్తుతరం నాయకులు ఆదర్శంగా తీసుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు దోహద పడాలని కోరారు.

దేశం ఒక గొప్ప నాయకుణి? కోల్పోయాం దేశానికి ఇది తీరనిలోటు అని, రాజకీయ జీవిత ప్రారంభములో ఏవిధముగా ఉన్నారో చనిపోయేవరకు కూడా అదే నిరాడంబర జీవితాన్ని గడిపిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.

ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ఇలాంటి నిజాయతీ నాయకులు చాలా అరుదుగా ఉన్నారని కావున




భవిషత్తుతరం నాయకులు వీరిని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.తిరుపతయ్య, ప్రజా సంఘాల నాయకులు కే.మైమాకర్, శెట్టి. సంజన, పి.ముర్తుజావలి, ప్రసాద్, ఎన్.ప్రవీణ్, అలీ,తదితరులు పాల్గొన్నారు

# జగన్ 5 సంవత్సరాల పాలనలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన మనుడు.

## ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు టిడిపి అధ్యక్షులు పాలకుర్తి

**కర్నూలు పల్లె వెలుగు** .....వై.సి.పి. అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్రెడ్డి రాష్ట్రాన్ని 5 సంవత్సరాలు పాలించి పిచ్చితుగ్లకన్ను మరిపించేలా పాలన కొనసాగించారు. వారి పాలనా కాలం 5 సంవత్సరాలలో 10 సార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజల నడ్డివిరిచిన పెద్దమనిషి నేడు కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచిందనీ తన పార్టీ క్యాడర్ను ధర్మాలు చేయమనీ పిలుపునివ్వడం సిగ్గుచేటనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. జగన్మోహన్రెడ్డి చేసిన పిచ్చి పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగివేసారిపోయి 2024 మే 13న వారికున్న ఏకైక ఆయుధం ఓటుతో కోలుకోలేని దెబ్బకొట్టి కనీసం రాష్ట్రంలో ప్రతిపక్షస్థానం కూడా లేకుండాచేశారు. దానితో మతిభ్రమించిన జగన్మోహన్రెడ్డి తిరిగి తన పిచ్చిచేష్టలను మొదలు పెట్టారరనీ, రైతు సమస్యలంటూ గత 13న ఒక నాటకమాడాడు దానిని ప్రజలు పట్టించుకోలేదు. 27న ఈ రోజు విద్యుత్ చార్జీల పెంపు అంటూ మరో నాటకము ఆడించారు. అయినా ఈ నాటకు కూడా ప్రజాధరణలేక రక్తికట్టలేదనీ ఆయన ఎద్దేవాచేశారు. జగన్ పాలనా కాలంలో పరదాల చాటుకే సరిపోయిందనీ, ప్రజల గురించి పట్టించుకోకుండా బయటకు వస్తే పచ్చని చెట్లను పరికించి రాష్ట్రాన్ని ఎడారిలా మార్చివేసి, కోట్లాది ప్రజాధనాన్ని దోచేసుకోవడంలోను, కక్ష్యపూరిత రాజకీయాలతోను, అక్రమకేసులు, హత్యాచారాలు, ఇసుక, మద్యం, గంజాయి, మైనింగ్ భూదందాలు వంటి మాఫియాలతో పాలన సాగించి, పుణ్యకాలం గడిపారనీ ఇలాంటి వ్యక్తి నేడు ప్రజలపై విద్యుత్ భారమంటూ ధర్నాలకు పిలుపనివ్వడంతో ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.

2019లో తెలుగుదేశంపార్టీ అధికారం కోల్పోయిన వాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్కు అప్పగిస్తే జగన్ ఐదేళ్ల అనాలోచిత నిర?యాలతో రాష్ట్రాన్ని ఆదోగతిపాలు చేశారనీ అన్నారు. విద్యుత్ విధానంలో జగన్చేసిన పాపమే ఈనాడు కూటమి ప్రభుత్వంపై పడిందనీ, వారి తప్పిదాలను పరిదిద్దుతుందని తెలిపారు. పిపిఎలను రద్దు చేయడంతో షొలార్, ఎండ్, పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు. దీనితో రాష్ట్రం 10 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ను కోల్పోయిందని. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరైన ఏపి జెన్కోను జగన్మోహన్రెడ్డి నాశనం చేశారనీ తెలిపారు. ప్రజలకు విద్యుత్ అవసరాలు అనే పేరుతో జగన్రెడ్డి తన అస్మదీయుల నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేయించి విద్యుత్తరంగాన్ని నాశనం చేశారు. జన్కా విద్యుత్ ద్వారా యూనిట్ రూ. 5 వస్తుంది. దీనిని కాదనీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్లో యూనిట్ రూ.8 నుంచి రూ 14 వరకు కొనుకోలు చేసి ఆ భారాన్ని ప్రజలపై మోపారు. జగన్ రెడ్డి తొలిసారి 2021-2022కి ఏపిఇ అర్సే అప్రూచేసిన ట్రూ అఫ్ చార్జీలు రూ.3,082 కోట్లు భారం వేసి ప్రజల రక్తం పీల్చారు. 2023-2023కు తర్వాత రూ. 11,000 కోట్లు, పెంచారు. తర్వాత 2023-2024 రెండేళ్ల చార్జీలను ప్రజలపై భారం మోపాలనీ జగన్ ప్రభుత్వం నిర?యం ఏపిఇఅరిసి అప్రూచేసిన చేసింది. ప్రస్తుతం పెంచిన చార్జీలను



జగన్రెడ్డి రెండేళ్లక్రితం వేయాల్సింది. అయితే తన ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందనీ, తాను ఓటమి అంచుల్లో ఉన్నాననీ గ్రహించి వాయిదావేశారని గుర్తుచేశారు. విద్యుత్ చార్జీలు జగన్రెడ్డి హయాంలోనే వేస్తే తన పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవనీ వాటి జోలికి వెళ్లలేదన్నారు. వారు చేసిని ట్రూఆఫ్ చార్జీలు డిసెంబర్ నుంచి అమలు చేయాలనీ -ఎపిఇఆరి అప్రూచేసిన ఈఆర్సీ ఆదేశించిని వివరించారు. గతంలో జగన్రెడ్డి 10 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారు.

ఈ రోజు సిగ్గులేకుండా. వై.సి.పి. నాయకులలోనే ధర్నాలు చేయించడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారనీ అన్నారు. జగన్ గారి కుకలత్వాన్ని చంద్రబాబునాయుడు గారు పసిగట్టినందునే ముందుగానే ప్రతి డిపార్టుమెంట్ కు సంభందించిన వివరాలను ముందుగానే ప్రజలకు తెలియపర్చారనీ, ఇప్పుడు జగన్ ద్వంద రాజకీయాలు ప్రజలు గ్రహించినందువల్లనే వారు చేస్తున్న బూటకపు ఆందోళనా కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనీ, కేవలం ఉనికి కోసమే జగన్ ఇలాంటి చౌకబారు కార్యక్రమాలు చేస్తున్నారనీ, ఇకనైనా వాటికి స్వస్తిపలికి నిజాలు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేస్తున్నాను..

## ఆర్థిక సంస్కరణల పితామహుడిగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్




**డోన్ పల్లె వెలుగు డిసెంబర్ 27** పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన విద్యార్థుల సమక్షంలో భారతదేశ 14వ ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్సింగ్ వారి చిత్ర పటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించినారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట రమణ, వెంకట లక్ష్మీ శ్రీనివాసులు, అల్లిపీరా, ఎస్తేరమ్మ, లక్ష్మీ కాంత రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధు సూధన్ రెడ్డి,సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, ముని రాజు, శర్మ, మహేష్, అల్లిపీరా, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్సార్ నగర్ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎన్ఎండి ఫిరోజ్




**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 27 . పల్లె వెలుగు** :నంద్యాల స్థానిక 38వ వార్డు వైఎస్సార్ నగర్ నందు జరుగుతున్న , జరగబోయే అభివృద్ధి పనులను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు వెళ్లి దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది అనంతరం అక్కడున్నటువంటి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు వాటిని పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నామన్నారు . ఎలక్షన్ టైం లో ఏవైతే హామీలు ఇచ్చామో వాటన్నిటిని కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు . అనంతరం అక్కడ 15 లక్షల 60 వేలతో జరుగుతున్న డ్రైనేజీ పనులను , 31 లక్షలతో జరగబోయే రోడ్డు పనులను , కరుణామయ స్కూల్ రోడ్డుకు 10 లక్షలు , కచ్చా కాలువలకు 1 లక్ష 82 వేల రూపాయల శాంక్షన్ కావడం జరిగిందని వీటన్నిటినీ త్వరలోనే ప్రారంభించి ప్రజలకు మంచి చేస్తామని తెలియజేశారు అలాగే మిగిలిన రోడ్లు కాలువలు కూడా మంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లి వాటి కావాల్సిన ఫండ్ ను కూడా రిలీజ్ చేయించుకుని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు .

తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల సమస్యను పరిష్కరించడానికి ముందుండే



ప్రభుత్వమని తెలిపారు .. ఈ కార్యక్రమంలో 38వ వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు,మరాఠీ సూరి,నందము బాబురావు,తాటికొండ మహేష్ బాబు,దేరెడ్డి శివనాగిరెడ్డి మల్లె పోగు సురేష్ (మేషేక్),కల్కి రాఘవేంద్ర,కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి,కోటేశ్వరుడు,శంకర్,దేను నాయక్, సత్యరాజ్, గుండుపాపుల ఖలీల్ , మీసాల లక్ష్మయ్య,పాస్టర్ సురేష్,పాస్టర్ ఏసుపాదం, దేరెడ్డి పరమేశ్వర్ రెడ్డి,సీడ్ కంపెనీ సురేష్,పాస్టర్ ఓబన్న, ఇస్మాయిల్,సుధాకర్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు** .మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్తలలో ఒకరు, నాయకులు, సంస్కర్త, అన్నింటికన్నా మానవతావాది మన్మోహన్ సింగ్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాదికారిగా డాక్టర్.పి.శాంతికళ

**కర్నూలు పల్లె వెలుగు** . కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్.పి.శాంతికళ డాక్టర్ %ూ%. భాస్కర్ నుండి పదవి బాధ్యతలు స్వీకరించినారు. వీరు కడప జిల్లా



జమ్ములమడుగులో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారిగా పనిచేస్తూ పదోన్నతిపై కర్నూలు జిల్లాకు రావడము జరిగినది. అధికారులు మరియు సిబ్బంది వారిని సాదరంగా ఆహ్వానించడం జరిగినది. అనంతరం వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి వారు పర్యవేక్షిస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు, జిల్లాలో నిర్వహిస్తున్న అసంక్రమిత వ్యాధుల సర్వే ( %చీజణ% 3.0) పురోగతిపై అరా తీశారు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి 100 శాతం ఉండేటట్లు అధికారులు,సిబ్బంది పనిచేసి కర్నూలు జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని తెలిపారు.

# ఐ.ఎం.ఎ. జాతీయ పురస్కారాలు అందుకున్న డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రవి కృష్ణ



**-హైదరాబాద్ లో 99 వ ఐ.ఎం.ఎ.జాతీయ మహా సభలలో ప్రదానం**

**-డాక్టర్ మధుసూదన రావు కు జీవిత కాల సాధన పురస్కారం.**

**-డాక్టర్ రవి కృష? కు జ్యోతి ప్రసాద్ గంగూలీ సామాజిక సేవా పురస్కారం**

నంద్యాల బ్యూరో . డిసెంబర్ 27 .పల్లె వెలుగు ):హైదరాబాద్ లో శుక్రవారం మొదలైన భారతీయ వైద్య సంఘం 99 వ జాతీయ మహాసభలలో ప్రదానం చేసిన జాతీయ పురస్కారాల లో భాగంగా నంద్యాల ప్రముఖ వైద్యులు ఐ.ఎం.ఎ. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష? చేసిన మూడు దశాబ్దాల సామాజిక సేవలకు డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలీ స్మారక జాతీయ పురస్కారం అందుకోగా, నంద్యాల ప్రముఖ చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ మధుసూదన రావు మూడు దశాబ్దాలుగా చేసిన వైద్య సేవలకు గుర్తింపుగా ఐ.ఎం.ఎ. జాతీయ జీవిత కాల సాధన పురస్కారం అందుకున్నారు.

ఐ.ఎం.ఎ. జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, నూతన అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బన్సాలి ఈ పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించి అభినందించారు.నంద్యాల వైద్యులు జాతీయ



పురస్కారాలు అందుకున్న సందరరేగా రాష్ట్ర ఐ.ఎం.ఎ.అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నంద కిషోర్, డాక్టర్ బోస్, రాష్ట్ర కార్యవర్గం, నంద్యాల వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.

## చక్రం తిప్పుతున్న వీఆర్వోలు...

### ఆఫర్ చేస్తేనే ఆన్లైన్ ....
### అధికారుల చుట్టూ రైతులు ...

శిరివెళ్ల ప్రతినిధి :-డిసెంబర్ 28పల్లె వెలుగు

రెవెన్యూ కార్యాలయంలో కొందరు వీఆర్వోలు చక్రం తిప్పుతుండడంతో రైతులు వారి చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు. పాత వెబ్ ల్యాండ్ లో ఉన్న భూమి , కొత్త వెబ్ లో లేకపోవడంతో ఉన్న భూమి రికార్డుల్లో లేకుండా పోతుందని రైతులు కొందరు వీఆర్వోల చుట్టూ తిరిగి చమట కార్చుకుంటున్నారు. శిరివెళ్ల మండలంలోని కొన్ని గ్రామాలు ఉండగా వాటిలో కొన్ని గ్రామాలకు మాత్రమే రీ సర్వే జరిగింది. వీటిలో కొన్ని గ్రామాలకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వగా, మరికొన్ని గ్రామాలకు ఇవ్వలేదు.

జరిగిన కొన్ని గ్రామాలలో కూడా అవకతవకతలు జరగాయని ఆరోపణలు రావడం వల్ల వాటి విషయం మీద అడగగా వారికి పుస్తకాల పంపిణీ నిలుపుదల చేశారు. మళ్లీ రీ సర్వే జరపాలని రైతులు డిమాండ్ చేశారు.చాలా గ్రామాల్లో రైతులకు ఉన్న భూమి కంటే తక్కువ భూమి 1బిలో ఉండడంతో లబోదిబోమంటూ వీఆర్వోల చుట్టూ తిరిగి తమ భూమి యధావిధిగా ఉండేటట్లు చేయాలని కోరి వారికి తాంబూలాలు సమర్పిస్తున్నారు.ఆఫర్ లేనిదే ఆన్లైన్ చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పాత పాసు పుస్తకాల్లో భూమి యధావిధిగా ఉన్న ఆన్లైన్లో తక్కువ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు కావాలని రైతులకు ఉన్న భూమిని తగ్గించి పక్కవారిలో కలపడంతో ఎక్కువ భూమి ఉన్న రైతు అధికారుల చుట్టూ తిరుగుతూ టెన్షన్ పడుతున్నారు. రీ సర్వే జరిపి సర్వేరు ,వీఆర్వోలు కొలతలు వేసిన యదార్ధంగా వారికి ఉన్న భూమిని రికార్డులను నమోదు చేయించుకోవడానికి అధికారుల చుట్టూ తిరిగి తిరిగి ఇక ఓపిక లేక తాంబూలం సమర్పించుకొని పనులు చేయించుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రి సర్వే జరిపి రైతులు ఇబ్బంది పడకుండా వారి రికార్డు నమోదు చేయాలని కనీసం 1బి అప్డేట్ చేయాలని ఆదేశించిన చాలా గ్రామాల్లో ఆదేశాలు సైతం లెక్కచేయకుండా రెవెన్యూ కోసం పనిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న కొందరు కాసులకు కక్కుర్తి



పడడంతో భూమి రికార్డులు కాకి రెక్కలలా ఉంటున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా రైతులు ఇబ్బంది పడకుండా వారికి ఉన్న భూమి మేరకు రికార్డు నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు. తహసిల్దార్ వివరణలివీటిపై సిరివెళ్ల తాసిల్దార్ పుష్పకుమారి వివరణ కోరగా రైతులు ఎవరికీ డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని గ్రామాల్లో ఉండే సచివాలయంలో వారు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. రైతులు సమస్యలు పరిష్కారం కోసమే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసేవారికి పి పి ఇ. కిట్లు అందజేసిన మున్సిపల్ కమిషనర్.




నంద్యాల ప్రతినిధి :- డిసెంబర్ 28 పల్లె వెలుగు స్థానిక నంద్యాల పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ పి. నిరంజన్ రెడ్డి వారి చేతుల మీదుగా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వారికి పి పి ఈ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్స్ డి .లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## భూ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు



సిరివెళ్ల. డిసెంబర్ 27 పల్లె వెలుగు – భూ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు సిరివెళ్ల తహసీల్దార్ పుష్ప కుమారి పేర్కొన్నారు. సిరివెళ్ల మండలం కోటపాడుగ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.దరఖాస్తులను క్షుణ?ంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, వీఆర్వో రసూల్, పంచాయతీ సెక్రెటరీ మనోహర్అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా క్షేత్రస్థాయి సిబ్బందికి మండల వ్యవసాయ అధికారుల నైపుణ్య సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమం.




నంద్యాల జిల్లా బ్యూరో :- డిసెంబర్ 28పల్లె వెలుగు ఈరోజు అనగా 27.12.2024 వ తేదీన జిల్లా వనరుల కేంద్రం ఉప వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరళమ్మ నంద్యాల వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వై.వి. మురళీకృష? అధ్యక్షతన నంద్యాల జిల్లాలోని క్షేత్ర సాయి సిబ్బందికి అనగా వి ఏ ఏ / వి హెచ్ ఏ లు మరియు అన్ని మండలముల వ్యవసాయ అధికారులకు నైపుణ్య సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమము నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వై.వి. మురళీకృష? మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అమలు పరుస్తున్న వివిధ పథకాలను వివరించి పథకాలన్నీ క్షేత్ర సాయి సిబ్బంది రైతులకు చేరవేయాలని అదేవిధంగా రైతులు సాగు చేస్తున్న పంటలకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు తెలియజేసి నాణ్యమైన అధిక దిగుబడి సాధించుటకు కృషి చేయాలని తెలిపారు అదేవిధంగా రైతులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీమతి చైతన్య వివిధ పంటలలో తెగుళ్లను గుర్తింతుట మరియు వాటి నివారణకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు గురించి తెలియచేసారు. మరియు ప్రొద్దుతిరుగుడు పంట యాజమాన్య పద్ధతులు వివరించడం జరిగినది. అలాగే వ్యవసాయశాఖ ద్వారా అమలుపరుస్తున్న వివిధ పథకాల గురించి రైతూసేవ సిబ్బంది ద్వారా చర్చాఘోషి' నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య, వివిధ సబ్ డివిజన్ ల సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ , ఆంజనేయులు , విజయ శేఖర్ , రామ్మోహన్ రెడ్డి, సుధకర్ , జిల్లాలోని వివిధ మండలాల వ్యవసాయ మరియు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు పాల్గొనడం జరిగింది.ఉపవ్యవసాయ సంచాలకులు,

జిల్లా వనరుల కేంద్రం నంద్యాల.

# ఖిద్మత్ సొసైటి ఆధ్వర్యంలో వడ్డీరహిత రుణాలు పంపిణి.



**నంద్యాల ఖిద్మత్ సేవలు అమోఘం, నంద్యాల వాసులు ఖిద్మత్ సొసైటిలో సభ్యులుగా చేరి మీ వ్యాపారాలు అభివృద్ధి చేసుకోండి.. ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల ప్రతినిధి :-డిసెంబర్ 28 పల్లె వెలుగు నంద్యాల ఖిద్మత్ సొసైటి సేవలు విస్తరిస్తూ తనదైన శైలిలో ముందుకు పోతుందని. వడ్డీ రహిత ఎళీళీణాలు ఇచ్చి చిరు వ్యాపారులకు అండగా నిలుస్తుందని . ఈ నేపథ్యంలో ఈ రోజు సొసైటి ద్వారా ఇరవై లక్షల ఎళీళీణాలు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనార్టీ యువనాయకులు ఎన్.ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణి చేసారు.

ఈ సంధరరేగా సొసైటి జిల్లా డైరెక్టర్ అబ్దుల్ సమద్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ఇరవై మంది సభ్యులతో ప్రారంభమైన "ఖిద్మత్ మ్యూచవల్ ఎయిడెడ్ కో ఆపరేట్ థ్రిఫ్ట్ క్రెడిట్ సొసైటి" ఎపి.మాక్స్ 1995 ద్వారా రిజిస్టర్ అయి నేడు 1400 వందల పై బడి సభ్యులతో 1400మందికి వడ్డీ రహిత ఎళీళీణాలు ఇచ్చి 60 కోట్ల టర్నోవర్ తో పేదల ఆర్థిక పరిపుష్టికి శ్రమిస్తుందన్నారు .

ముఖ్య అతిథి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల ఖిద్మత్ సొసైటి సేవలు అమోఘంగా ఉన్నాయని పేద చిన్న వ్యాపారులకు చాలా ఉపయుక్తంగా ఉన్నాయి. చిన్న చిన్న పైకానికి లక్షలు వడ్డి చెల్లించి జీవితాలు చిన్నిభిన్నం చేసుకుంటున్నారు, దోపిడికి గురి అవుతున్నారు , అలాంటి వారు ఖిద్మత్ సొసైటి లో తప్పక చేరాలన్నారు. నంద్యాల ఖిద్మత్ కు తన సపోర్ట్ సంపూర?ంగా ఉంటుందన్నారు. సోసైటి అధ్యక్ష కార్యదర్శులు ముహమ్మద్ యూసుఫ్, అబ్దుల్ నబి (అబ్దుల్లాహ్), సభ్యులు నవాజ్ ఖాన్,ఆసిఫ్, సయ్యద్ జమీలుద్దీన్, అబ్దుల్ అలీం, సీ.యం.జకరియా, మేనేజర్ జి.ఇలియాస్, పెన్నాల ముహమ్మద్ షఫి, అలీ, రహిమాన్ పాల్గొన్నారు.

## సచివాలయాల సిబ్బంది విధుల నిర్వహణలో అలసత్వం

పాములపాడు , డిసెంబర్ 27 పల్లె వెలుగు పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో ప్రజల వద్దకు పాలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ఆచరణలో అభాసుపాలవుతోంది. ప్రభుత్వ నిబంధన మేరకు సచివాలయ సిబ్బంది ఉదయం 10:30 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకూ విధులు నిర్వహించాలి. సిబ్బంది కార్యాలయానికి ఎప్పుడు వస్తారో ? ఎప్పుడు వెళ్తారో ? తెలియని పరిస్థితి ఇస్కాల గ్రామ సచివాలయాన్ని శుక్రవారం జర్నలిస్టులు విజిట్ చేయగా ముగ్గురు సచివాలయం సిబ్బంది విధులకు హాజరయ్యారు. సమయపాలన పాటించలేదు. సచివాలయాలలో పదిమంది సచివాలయం ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండగా వారిలో ముగ్గురు సిబ్బంది వెలోరే అసిస్టెంట్ , డిజిటల్ అసిస్టెంట్, వెలోరే అసిస్టెంట్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన వారి గురించి అడిగితే ఫీల్డ్ విజిట్, ఉన్నతాధికారి రమ్మటే వెళ్లారు. నంద్యాల జిల్లా లో మీటింగ్ కు వెళ్లారని వంటి సమాధానాలు వచ్చాయి. ఫీల్డ్ విజిట్కు వెళ్లే సిబ్బంది సంబంధిత మూమెంట్ రిజిష్టర్లో రాసిన దాఖలాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మేలైన పాలనను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో అబాసుపాలవుతుంది. మిగిలిన వారిలో ఏఒక్కరూ అందుబాటులో లేకపోవడం సిబ్బంది పనితీరుకు, నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. అలాగే మండలంలో కొంతమంది సచివాలయం ఉద్యోగులు ప్రజలకు అందించాల్సిన విధులను, వారి సొంత విధులకు ఉపయోగించుకుంటున్నారు. ఫంక్షన్లకు , శుభకార్యాలకు , టీ స్టాల్ , హోటల్స్ లో ఇతర వారి సొంత పనుల మీద పెళ్లి తిరిగి మరల సాయంత్రం బయోమెట్రిక్ సమయానికి వీధుల్లో ఉంటున్నారు. ఇలా చేయడం వల్ల ప్రజలకు అందించవలసిన సేవలు శూన్యం చేస్తున్నారు. ఉన్నత అధికారులు పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిదే కానీ తప్పు చేసిన ఉద్యోగులకు అండగా ఉంటూ వారి తప్పులను అరికట్టడంలో విఫలమవుతున్నారు. అలాగే గ్రామంలో సచివాలయాలలో ప్రజలకు సరఫరా చేయాల్సిన డస్ట్బిన్లు మూలనపడి ఉన్నాయి. కావున ఉన్నతాధికారులు సచివాలయం ఉద్యోగులు ప్రజలకు అందించాల్సిన సేవలు పూర్తిగా అందించాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.



### జనవరి 1వ తేదీన స్వామివార్ల స్వర్శదర్శనం

శ్రీశైలం డిసెంబర్ 27 పల్లె వెలుగు )జనవరి 1వ తేదీ ఐఛికే సెలవురోజు కారణంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది.

ఈ కారణంగా జనవరి 1న శ్రీ స్వామివార్ల స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. ఆ రోజున భక్తులందరికీ కూడా కేవలం శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.

అదేవిధంగా ఆ రోజున (01.01.2025%రి% శ్రీస్వామివారి ఆర్జిత గరాళేయ అభిషేకాలు, ఆర్జిత సామూహిక అభిషేకాలు కూడా నిలుపుదల చేయబడ్డాయి. అలాగే ఉదయాస్తమానసేవ, ప్రాతః కాలసేవ, ప్రదోషకాలసేవలు కూడా ఆ రోజున నిలుపుదల చేయడం జరిగింది.

విక్రయకేంద్రాలలో లడ్డు ప్రసాదాలు అందుబాటులో

## ఆర్డబ్ల్యూఎస్ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్ గా మహమ్మద్ జుబేర్



కొత్తపల్లి: డిసెంబర్ 27 పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్ గా కొత్తపల్లి మండలంలో పనిచేస్తున్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్ ఎంపికయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పనిచేస్తున్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు జిల్లా ట్రెజరర్ గా నన్ను ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. మారుమూల మండలమైన కొత్తపల్లిలో ఏఈ గా పనిచేస్తున్న నాపై నమ్మకం నుంచి పదవి కట్టబెట్టడం వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. నన్ను జిల్లా ట్రెజరర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం




జూపాడుబంగ్లా డిసెంబర్ 27 పల్లె వెలుగు మండలాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని ఎంపీపీ పి సువర?మ్మ, ఎంపీడీవో డి. గోపికృష? తెలిపారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సభ భవనంలో ఎంపీపీ సువర?మ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని ఇందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పలు శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మండల స్థాయి నుండి గ్రామస్థాయి వరకు జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959